

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,19 జులై 2025

8 పేజీలు


# నిడదవోలు సమగ్రాభివృద్ధికి కృషి

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ
- అతి త్వరలోనే మరో రూ.2 కోట్లతో పట్టణాభివృద్ధి శాఖ నుండి నిధులు మంజూరు..
- రుడా, ఇతరత్రా మరో రూ.1కోటి నిధులు మంజూరు అయ్యే అవకాశం
- త్వరలోనే నిడదవోలులో 100 పడకల ఆస్పత్రి, స్టేడియం ఏర్పాటు.. మాల్లుగిడి చెరువు అభివృద్ధి, దాని చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం.. పట్టణంలో సుందరీకరణకు పెద్దపీట వేస్తామన్న మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు,మేజర్‌న్యూస్** : నిడదవోలు పట్టణాభ్రిద్ధి కోసం అన్నిచోట్ల నుండి నిధులు సమీకరించి సమగ్రాభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కందుల దుర్గేష్ అన్నారు. రూ. 147.40 లక్షల అంచనా వ్యయంతో నిడదవోలు మున్సిపాలిటీలోని 9, 10 వార్డుల పరిధిలో ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్ నుండి వయా రామదాసు స్ట్రీట్ మీదుగా వీక్లీ మార్కెట్ జంక్షన్ వరకు నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ పనులకు మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 99.50 లక్షలు, రుడా నిధులు రూ. 47.90 లక్షలు వెచ్చించి చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇవే కాకుండా మరో రూ. 40 లక్షల నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మొత్తంగా త్వరలో రూ. 1 కోటితో మరిన్ని పనులు చేపడతామన్నారు. అంతేగాక నిడదవోలు పట్టణానికి పురపాలక,పట్టణాభివృద్ధి శాఖామాత్యులు నారాయణ కోటి రూపాయలు మంజూరు చేస్తే, ఆ నిధులు సరిపోవని రూ. 3 కోట్లు కేటాయించాలని కోరానన్నారు. ఆయన మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారని త్వరలోనే రూ. 2 కోట్ల నిధులు నిడదవోలు పట్టణాభివృద్ధికి వస్తాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తాము ఏం చేస్తున్నాం, ఏం చేయబోతున్నాంఅనేవిషయాలను ప్రజలకు ఎప్పటి కప్పుడు తెలియజేస్తున్నామన్నారు. ఇదొక మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. ఇప్పటికే రుడా రూ. 1కోటి రూపాయలు నిధులు అందించిందని, ప్రస్తుతం మరో రూ. 47.90 లక్షలు కేటాయించడం ద్వారా నూతనంగా రోడ్డు,డ్రైన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. నిడదవోలు చాలా చిన్న పట్టణమైనప్పటికీ గతంలో చాలా వైభవంగా వెలుగొందిన పట్టణమని మంత్రి గుర్తుచేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో నిడదవోలు పట్టణ అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంతో పాటు నిడదవోలులో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందన్నారు. గతంలో ఎలాంటి అడ్మినిస్ట్రేషన్, ఆర్థిక అనుమతులు లేకుండా నిడదవోలు పట్టణంలో 100 పడకల ఆస్పత్రి చేపడుతామని కల్లబొల్లి కబుర్లు చెప్పి కొబ్బరికాయలు కొట్టారని నేటికీ అది కార్యరూపం దాల్చలేదని మంత్రి దుర్గేష్ అన్నారు. 100పడకల ఆస్పత్రి నిర్మించాలంటే బిల్డింగ్ నిర్మాణం, ప్రధాన వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, స్టాఫ్‌కు జీతాలు

- తరువాయి 2లో..

# కూటమి ప్రభుత్వ పాలన సమపాళ్ళలో సంక్షేమం అభివృద్ధి

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్** : కూటమి ప్రభుత్వ పాలన సమపాళ్ళలో సంక్షేమం అభివృద్ధి కొనసాగిస్తుందని, కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి, సంతోషం కనబడుతున్నాయని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కొండబాబు శుక్రవారం స్థానిక 38, 31 డివిజన్ నందు పర్యటించి ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలగురించి ఆరాతీశారు. ఈసందర్భంగాకొండబాబు మాట్లాడుతూ తల్లికి వందనం, మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలు పట్ల మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని, త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయడం జరుగుతుందని,

- తరువాయి 2లో..

# కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం అభివృద్ధి

**-శాసనసభ్యులు రాజప్ప**



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్** : కూటమి ప్రభుత్వ పాలన సమపాళ్ళలో సంక్షేమం అభివృద్ధి కొనసాగిస్తుందని, కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి, సంతోషం కనబడుతున్నాయని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాజప్ప శుక్రవారం పెద్దాపురం మండలంలోని మర్లా వ గ్రామంలో గ్రామ సర్పంచ్ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా ఎమ్మెల్యేరాజప్ప, టిడిపి నాయకులు,

- తరువాయి 2లో..

## ఇంటింటికీ సంక్షేమం ..

# ప్రజల అభిప్రాయాలే మార్గదర్శకం

- ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహనతో పాటు సమస్యల సేకరణ
- కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"



**కాకినాడరూరల్/కరప,మేజర్‌న్యూస్:** ప్రతి కుటుంబా నికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేరాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని.. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు తెలియజేయడమే కాకుండా, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికే ఈ ఇంటింటి ప్రచారం చేపట్టినట్టు నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కాకినాడ రూరల్ మండలంలో తిమ్మాపురం, పండూరు,

- తరువాయి 2లో..

# సామాజిక మాధ్యమాల ద్వారా పారిశుధ్యంపై అవగాహన పెంచాలి

**ఉత్తమ పద్ధతులు స్ఫూర్తిదాయకంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** సామాజిక మాధ్యమాలు ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రచార సరళి అనుకరించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ చాంబర్లో సోషల్ మీడియా బృందంతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకువచ్చే క్రమంలో సోషల్ మీడియాలో పోస్టింగులు వారిలో చైతన్య కల్పించేలాగా ఉండాలని పేర్కొన్నారు. చెడుకు సంబంధించిన అంశాలకు ఇస్తే ప్రాధాన్యత మంచి పని చేసే వారికి రావడం లేదన్నది వాస్తవం అన్నారు. ప్రజలయొక్క నడవడికలో మార్పు తీసుకువచ్చే క్రమంలో మంచి ఆలోచనలతో పార్టీ నిర్వహణ ఎలక్ట్రానిక్ వేస్ట్ మేనేజ్మెంట్,సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, టెర్రస్ గార్డెన్ , తడికత్త పొడి చెత్త సక్రమ వినియోగం, గృహ నిర్మాణాలలో తక్కువ డబ్బులతో ఇంటి నిర్మాణం చేపట్టిన వారి ప్రేరణ, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న అంగన్వాడి కేంద్రాలు, ఇంటి వద్దనే కంపోస్ట్ ఎరువులను తయారుచేసే వివరాలు వంటి వాటికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంలో అన్ని శాఖల అధికారులను కలుపుకొని వెళ్లాలన్నారు. సోషల్

- తరువాయి 2లో..

# ఏజెన్సీలో అక్రమ కట్టడాలు తొలగింపు ఎక్కడ?



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియ ఎక్కడ? అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను శుక్రవారం ప్రశ్నించారు. హైకోర్టు నిబంధనలు మేరకు అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియ ఆరు నెలల్లో ముగిస్తామని చెప్పిన ఏ ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ ఇప్పుడు ఎందుకు అక్రమ కట్టడా లు తొలగింపుపై చర్యలు చేపట్టడం లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రశ్నించారు. ఆరు నెలలకు ముందు జిల్లాలో ఆక్రమణలు తొలగింపుకు హైకోర్టు ఆదేశాలు అనుసరించి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగా అన్ని మండలాలలో ఆక్రమణలు గుర్తించి, వాటికి నోటీసులు ఇచ్చి 72 గంటల్లో వాటిని తొలగించాలని నిబంధనలు చెప్తున్నాయన్నారు. మొదట్లో ఆక్రమణలు తొలగింపు పై హడావుడి చేసిన రెవెన్యూ శాఖ, ఆర్అండ్‌బి, పంచాయతీ అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో రెండు మూడు మండల కేంద్రాల్లో తూతూ మంత్రంగా ఆక్రమణలకు తొలగించి, చేతులు దులుపుకున్నారని ఆయన విమర్శించారు. దీనిపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రశ్నించగా ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ఆగలేదని, వదంతులు నమ్మవద్దని స్వయంగా జిల్లా కలెక్టర్ గతంలో ప్రకటించారని, మరి ఆ వాగ్దానాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు.

రాజకీయ, గిరిజనేతర ఒత్తిళ్లకు తలొగ్గి ఉన్నత న్యాయ స్థానం ఉత్తర్వులను అధికారులు గాలికి వదిలేసారని అయన విమర్శించారు. అక్రమ కట్టడాలు కేవలం మారేడుమిల్లి, రంపచోడవరం అరకు ప్రాంతాల్లోనే అధికారులకు కనిపించాయా, మిగిలిన ప్రాంతంలో ఆక్రమణలు లేవా అని ఆయన ప్రశ్నించారు. మిగిలిన ఏజెన్సీ ప్రాంతంలో అధికారులకు ఎంత మొత్తంలో ముడుపులు అందాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. చింతూరు, దేవీపట్నం అడ్డతీగల, వై.రామవరం, రాజవొమ్మంగి, పాడేరు, పెద్దబయలు, అనంతగిరితో పాటు మిగిలిన ఏజెన్సీ మండలాల్లోను అధికారులు నోటీసులు ఇచ్చినట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ దృష్టిలో ఉందని, మరి వారికి నోటీసులు ఇచ్చి నెలలు గడుస్తున్నా ఆయా ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ఎందుకు మొదలు కాలేదని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ గతంలోనే అధికారులకు మొరపెట్టుకుందని, మీరు తొలగించకపోతే తమకు అధికారికంగా ఆదేశాలు కల్పించాలని, ఆదివాసులతో ఆక్రమణలన్నీ కూల్చివేస్తామని ఆయన పేర్కొన్నారు. కాగా ఏజెన్సీ ప్రాంతంలో తమ ఫిర్యాదులు రెవెన్యూ, పంచాయతీ అధికారులకు వరంగా మారాయని, తమ ఫిర్యాదులను ఆధారంగా చేసుకొని ఆక్రమణదారులు నుంచి సొమ్ములు వసూలు చేసుకుంటున్నారని, ఇది బహిరంగ రహస్యమేనని శ్రీను పేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే, ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం ఎలా అమలు అవుతుందని, ఏజెన్సీలోకి నాన్ ట్రైబల్ వలసలు ఎలా ఆగుతాయని ఆయన ప్రశ్నించారు. గత వారం రోజుల నుంచి రాజువొమ్మంగి మండలంలో కొత్త అక్రమ కట్టడాలు మొదలైనాయి అని ఆయన తెలియజేశారు. రాజవొమ్మంగితో పాటు చాలా చోట్ల మళ్లీ కొత్త అక్రమ కట్టడాలు, నిర్మాణాలు మొదలయ్యాయని, ఇది కేవలం అధికారుల నిర్లక్ష్య వైఖరి, చేతకానితనం, అవినీతి వల్లనే అని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే న్యాయస్థానం ఉత్తర్వులను ధిక్కరిస్తున్న అధికారులపై గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌కి అలాగే గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలియజేశారు. వారు దీనిపై స్పందించకుంటే కచ్చితంగా అందరికీ న్యాయ పోరాటం ద్వారా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. చట్టాలు అమలుకై ఉద్యమించకపోతే హక్కులు దక్కవని ఆదివాసులకు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వ పాలన సమపాళ్ళలో సంక్షేమం అభివృద్ధి

మొదటిపేజి తరువాయి

సంక్షేమంతో పాటు అభివృద్ధి సమపాళలో కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు ఎ.వి.డి.మెంటారావు, కొల్లాబత్తుల అప్పారావు,బంగారుసూర్యావతి సత్యనారాయణ, నానా వరపు సుబ్రహ్మణ్యం, అనకాపల్లి గణేష్, పందిరి చంద్రశేఖర్, మజ్జి రాంబాబు, జీరి రాజశేఖర్, చీకట్ల సత్తిబాబు, ముత్యాల హేమలత, సీరం అప్పారావు, మల్ల ప్రసాద్, తామరపల్లి నాగేశ్వరరావు, పంపన బాల ప్రకాష్, బాదం అజయ్, మజ్జి లక్ష్మి, నానావరపు సుజాత, పిల్లి కోదండం, సారిపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం అభివృద్ధి

మొదటిపేజి తరువాయి

ఎమ్మెల్యే తనయుడు నిమ్మకాయల రంగనాగ్‌లు ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపినాయకులు,కూటమి నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల ద్వారా పారిశుధ్యంపై అవగాహన పెంచాలి

మొదటిపేజి తరువాయి

మీడియాలో పోస్టింగులు మెసేజ్ ఓరియంటెడ్‌గా కాకుండా ప్రజల్లో మార్పు తీసుకొచ్చే విధంగా ఉండాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించే క్రమంలో రైతు బజార్లకు వచ్చే వ్యక్తులు స్వయంగా చేతి సంచులతో వచ్చే వ్యక్తుల నుంచి వారి యొక్క అనుభవాలను తీసుకుని వాటిని సోషల్ మీడియాలో పోస్టింగులు చేయాలన్నారు. గృహ నిర్మాణాల లక్ష్యాలను చేరుకోవడంలో కొంతమంది లబ్ధిదారులు తక్కువ మొత్తాన్ని ఖర్చు చేసి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అటువంటి వారి అభిప్రాయాలను తెలుసుకుని వాటిని సామాజిక మాధ్యమాలలో కేంద్రంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో వ్యర్థాల నుంచి ఇంటి వద్దనే కంపోస్ట్ ఎరువులను తయారు చేసేవారి అనుభవాలను కూడా తెలుసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు కేవలం పిల్లలు సంరక్షణ కోసం మాత్రమే కాదని కాకుండా గర్భిణీలు చిన్నారులకు ఎన్నో రకాలైన సేవలను అందిస్తోందని వాటిని కూడా ప్రాధాన్యత కల్పించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉత్తమ పనితీరు చూపడం జరుగుతుందని వారి నుంచి వివరాలు సేకరించాలని, వాటిని విజయగాధల రూపంలో పోస్టింగులు చేయాల్సి ఉంటుందన్నారు. ఇతరులకు సాధ్యమైనది మనకెందుకు సాధ్యం కాదు అన్న రీతిలో సమాజంలోని వివిధ వ్యక్తులలు చేసే మంచి పనుల యొక్క అనుభవాలను వారి మాటల్లోనే ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని తెలిపారు. ప్రతికూల కథనాల విషయంలో స్పందన ఉండడంతోపాటు సంబంధిత శాఖల అధికారుల యొక్క వివరణ కూడా తీసుకుని పోస్టింగులు పెట్టాల్సి ఉంటుంది అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీ నారాయణ, డిపిఆర్వో వై బాలకృష్ణ , ఇన్చార్జి సహాయ సంచాలకులు ఎమ్ లక్ష్మణా చార్యులు, సోషల్ మీడియా అధికారి మనోహర్, ఆర్ఎమ్‌సి పీఆర్వో పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 24 శాఖా గ్రంథాలయాలకు కంప్యూటర్స్, స్మార్ట్ టీవీ, స్మార్ట్‌ఫోన్లు అందజేత

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్ర గ్రంథాలయం, కాకినాడలో శుక్రవారం శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్, బెంగళూరు వారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థకు ఎంపిక చేసిన 24 శాఖా గ్రంధాలయాలకు ఒక్కొక్కరికి కంప్యూటర్స్ 2, స్మార్ట్ టీవీ 1, స్మార్ట్ మొబైల్ ఫోన్ లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్.ఎ.సి.) ఆర్.సిహెచ్.వెంకటరావు మరియు డిస్టిక్ మాస్టర్ ట్రైనర్ ఎ.తేజ దీవెన చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెంకట రావు మాట్లాడుతూ శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్ బెంగళూరు వారు చేపట్టిన ఈ కార్యక్రమం ముందుగా కర్ణాటకలో 5000 గ్రామ పంచాయతీల్లో ఇదేవిధంగా ప్రతి పంచాయతీకి 2 కంప్యూటర్స్, 1 స్మార్ట్ టీవీ, 1 స్మార్ట్ ఫోన్ ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం జరిగినదని తద్వారా ఎంతోమంది యువతకి, మహిళలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ ద్వారా ఎంతో ఉపయోగం కలిగిందని చారిటబుల్ ట్రస్ట్ వారు తెలియజేయడం జరిగినదని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 200 గ్రంథాలయాలను ఎంపిక చేయడం జరిగినదని, దానిలో భాగంగా శక్రవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థలో 24 గ్రంథాలయాలను ఎంపిక చేసి ఈ రోజు మెటీరియల్ అందజేయడం జరిగినదని తెలియజేశారు.

డిస్టిక్ మాస్టర్ ట్రైనర్ తేజ దీవెన మాట్లాడుతూ శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్, బెంగళూరు వారి సారధ్యంలో స్మార్ట్ ఫోన్లు రిజిస్ట్రేషన్ చేసి గ్రంథాలయ అధికారులకు అందజేయడం జరిగినదని, త్వరలో అన్ని గ్రంథాలయాలకు ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి మీకు సరఫరా చేసిన కంప్యూటర్లు, స్మార్ట్ టీవీలు, స్మార్ట్‌ఫోన్ల ద్వారా గ్రంథాలయమునకు వచ్చు పాటకులకు, విద్యార్థులకు ఈ సేవలు అందుబాటులోకి తేవడం జరుగుతుందని, తద్వారా ప్రతి విద్యార్థి, పాఠకులు ఈ డిజిటల్ సేవలను వినియోగించుకొని విద్యావంతులు కావాలని అదే మా చారిటబుల్ ట్రస్ట్ ఉద్దేశమని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర ఉప గ్రంథాలయ అధికారి ఇన్ ఛార్జ కె.కిషోర్, గ్రంథాలయ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## నిడదవోలు సమగ్రాభివృద్ధికి కృషి

మొదటిపేజి తరువాయి

తదితర అన్ని అనుమతులు అవసరమవుతాయి..ఆఅనుమతుల కోసం తాను సీఎం చంద్రబాబు నాయుడు, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, హెల్త్ సెక్రటరీ కృష్ణబాబులతో మాట్లాడానన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో ఆర్థికపరమైన అనుమతులు ఇస్తామని సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. నిరాంటకంగా పనులు సాగేలా త్వరలోనే నిడదవోలులో 100పడకల ఆస్పత్రిని నిర్మించే కార్యక్రమం చేపడతామ న్నారు. నిడదవోలు పట్టణంలో సరైన స్టేడియం లేదని, వాకింగ్ ట్రాక్ లేదని పలువురు తన దృష్టికి తీసుకువచ్చారని మంత్రి దుర్గేష్ తెలిపారు. గతంలో ఇవి నిర్మిస్తామని పైపైన మాటలు చెప్పారే తప్ప వాటికి సంబంధించిన సరైన పత్రాలేవీ లేవన్నారు. త్వరలోనే ప్రతి నియోజకవర్గానికి స్టేడియం అనే కార్యక్రమంలో భాగంగా నిడదవోలులో స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా మాల్గుడి చెరువును అభివృద్ధి చేసి దాని చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామన్నారు. పట్టణంలో సుందరీకరణకు పెద్దపీట వేస్తామన్నారు. బస్టాండ్ ఆధునికీకరిస్తామన్నారు. నిడదవోలు డిపో కు మేనేజర్ లేకపోతే రెండు మూడు రోజుల క్రిందటే నియమించేందుకు చర్యలు తీసుకున్నానన్నారు. విశాఖపట్నం, హైదరాబాద్‌కు మరో సర్వీసు అవసరమని పట్టణ ప్రజలు కోరిన వెంటనే విశాఖపట్నానికి రెండో సర్వీసు ఏర్పాటు చేశామన్నారు. డిపోలో పాత బస్సులు ఉంటే నూతన బస్సులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే హైదరాబాద్‌కు లగ్జరీ బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నియోజకవర్గ ప్రజలు తమ సమస్య ఏదైనా తన వాట్సాప్‌కు సందేశం పంపిస్తే క్షణాల్లో సంబంధిత అధికారికి సమస్య పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా సంవత్సరకాలంగా నిడదవోలులో అభివృద్ధి కనిపించడం లేదని విమర్శలు చేసిన వ్యక్తులెవరైతే ఉన్నారో వారు వీలైనంత త్వరగా కళ్లడాక్టర్ కు చూపించుకోవాలని సలహా ఇచ్చారు. ప్రజల్లో తిరిగితే ప్రజలు ఏం అనుకుంటున్నారో తెలుస్తుందని విమర్శలు చేసిన వారికి తెలిపారు. వినబడకపోతే ఈఎన్ టీ స్పెషలిస్ట్ కు చూపించుకోవాలని చురకలంటించారు. కార్యక్రమం అనంతరం మెప్మా ఉద్యోగులకు నాలుగు నెలలుగా జీతాలు లేవని మంత్రి దుర్గేష్ ను అభ్యర్థించగా వెంటనే స్పందించి సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి రెండు మూడు రోజుల్లో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేగాక తహసిల్దార్ కార్యాలయం వేరే చోటుకి తరలివెళ్తుందన్న అపోహలకు చెక్ పెడుతూ నిడదవోలు పట్టణంలోనే ఎమ్మార్వో కార్యాలయం ఉంచాలని ఆర్డీవోకు సూచించారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకువచ్చిన జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులను అభినందించారు. కార్యక్రమంలో రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ ఛైర్మన్ షేక్ వజీరుద్దీన్, పురపాలక సంఘం కౌన్సిలర్లు, జాయింట్ కలెక్టర్ చిన రాముడు, మున్సిపల్ కమిషనర్ టీఎల్ పీఎస్ఎస్ కృష్ణవేణి, ఆర్డీవో రాణి సుస్మిత, ఇతర అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ సంక్షేమం ..ప్రజల అభిప్రాయాలే మార్గదర్శకం

మొదటిపేజి తరువాయి

కరప మండలంలో వేలంగి, జెడ్ భవరం గ్రామాలలో స్థానిక తెదేపా నాయకులతో కలిసివారు "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలోభాగంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిలు మాట్లాడుతూ ఏడాది పాలనలో వృద్ధులకు పింఛన్ రూ.4 వేలకు పెంపు, తల్లికి వందనం, దీపం ద్వారా 3 సిలిండర్లు, మెగా డీఎస్సీ.. వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం చేసి అండగా నిలవాలని 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మహిళల ప్రయాణ భద్రత మరియు సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం అమలు కానుందని వివరించారు. సంక్షేమం మరియు అభివృద్ధి అన్నీ ఒకే నాణెములో రెండు ముఖాల్లా ఉంటాయని, ఈ రెండింటినీ సమపాళ్లలో తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొన్నారు. పల్లెల్లో ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడడం, వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా ఆయా గ్రామాల అభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించేందుకు ఇది మార్గదర్శకమవుతుందని తెలియజేశారు. ప్రజల సూచనలు, ఆలోచనలు ప్రభుత్వానికి మించిన మార్గనిర్దేశక శక్తిగా నిలుస్తాయని, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, క్లస్టర్లు, యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం వార్షికోత్సవం



ఏలేశ్వరం, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని ప్రముఖ వైద్యులు విజయబాబు అన్నారు. పట్టణంలోని స్థానిక విజయ హాస్పిటల్ ప్రాంగణంలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం మొదటి వార్షిక మహోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ సకిరెడ్డి విజయబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం మొదటి వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు సామాజిక సేవ కార్యక్రమాలకు సహకరించిన పట్టణ ప్రజలకు, సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే బాలాజీ చౌక్ సెంటర్ నుండి వెంకట సూర్య థియేటర్ వరకు మొక్కలు నాటి వాటి యొక్క పరిరక్షణ చూసుకునే బాధ్యత వహించానన్నారు. అలాగే పట్టణంలోని పర్యావరణానికి ముప్పు కలిగించే ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ వస్తువులను వాడడం నిషేధించాలని, పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీ కాలనీలో వీధులను మొక్కలతో నింపి వాటి యొక్క బాధ్యతను తీసుకుంటానని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అలమండ చలమయ్య, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి కార్యదర్శి గోళ నాగేశ్వరరావు, ట్రెజరర్ శ్రీనివాస చక్రవర్తి,సంఘ సభ్యులు జ్యోతుల నాగ శ్రీనివాస్, వరుపుల చిట్టిబాబు, తాళ్లూరు గొల్లాజీరావు, పూరా నాని,ఆక్సిలియన్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రమీల,పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ,కర్రోతు సత్యనారాయణ,దువ్వ సూరిబాబు,రౌతు సహదేవుడు,నర్ల చిదంబరం, నారాయణ రావు, చెందువోలు రాజా, ముద్రగడ వీరేంద్ర తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సూర్యగర్ యోజనపై అవగాహన కల్పించండి

**- కమిషనర్ సత్యనారాయణ**

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : భారతదేశ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై ప్రజలలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ సూచించారు. శుక్రవారం ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ద్వితీయ స్థాయి అధికారులకు సిబ్బందికి సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగంపై ప్రజలకు ఖర్చులు తగ్గించేందుకు భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సూర్య గారు యోజన పథకాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ పథకంలో లబ్ధిదారులు తమ ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్లను ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం వారిని ప్రోత్సహించేందుకుగాను 78 వేల రూపాయలు నేరుగా లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా విద్యుత్ వినియోగించే లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గుతుందని సోలార్ ద్వారా



ఉత్పత్తి చేసిన విద్యుత్తు వినియోగదారుడు వద్ద ఇంకా మిగిలి ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేసి దానికి తగ్గ రుసుం చెల్లిస్తుంది అన్నారు. సోలార్ రూపు ఏర్పాటు చేసుకునే లబ్ధిదారులు బ్యాంకుల ద్వారా రుణాలు కూడా పొందవచ్చని ఈ సందర్భంగా కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు సచివాలయం సెక్రటరీలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# బేసిక్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ పూర్తిచేసిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

**- విద్యార్థులను అభినందించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు**



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) బీఎస్సీ చదువుతున్న విద్యార్థులు కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ నిర్వహించిన ప్రథమ చికిత్స శిక్షణ శిబిరంలో పాల్గొని ప్రశంసాపత్రాలు అందుకున్నారని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలలో చదువుతోపాటు సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.

ఆపదలో ఉన్న వారికి అత్యవసర సేవలు అందించడానికి ప్రథమ చికిత్స ప్రతి ఒక్కరికి రావాలని అన్నారు. శిక్షణ పొందిన కె.నాని,బి. గణేష్,కె.మధు,ఎ.సునీల్,వై.శివ ప్రసాద్,వి.సాయి ప్రథమ చికిత్స సర్టిఫికేట్ తో పాటు , రిపబ్లిక్ డే 2025 ప్రశంసా పత్రాలను రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై డి రామారావు చేతుల మీదుగా అందుకున్నారు. యూత్ రెడ్ క్రాస్ నోడల్ ఆఫీసర్ టి తేజేశ్వరరావు విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన రెడ్ క్రాస్ సంస్థ విభాగానికి, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై డి రామారావుకు ధన్యవాదాలు తెలిపారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రెటరీ, ఐ ఆర్ సి ఎస్ వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, తదితర అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# వ్యవసాయ భూమికి రిగ్ ఏర్పాటుపై ఎమ్మెల్యేకు వినతి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పకు శుక్రవారం పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు టిడిపి ఐటి ఇన్‌చార్జి రేలంగి వెంకట్రావు మండలంలోని చంద్ర మాంపల్లి గ్రామానికి సంబంధించి భూమికి కాలువ రిగ్ ఏర్పాటు చేయాలని, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప స్పందిస్తూ వెంటనే సంబంధిత ఏర్పాట్లుపై ఇరిగేషన్ అధికారులకు ఆయన సూచించినట్లు రేలంగి వెంకట్రావు తెలిపారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీఓ శ్రీరమణి

**- వేద ఆశీర్వచనాలు అందజేసిన వేదపండితులు**



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని ఆషాఢ మాస జాతర మహోత్సవాల సందర్భంగా శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓకు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## నేడు పట్టణ వైసిపి పార్టీ సమావేశం

**- వైస్‌ఛైర్మన్ నెక్కంటి**
**- ముఖ్య అతిథిగా పాల్గొననున్న వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి దవులూరి**



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలోని శనివారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ సెంటర్‌లో డా.బి.ఆర్.అంబేద్కర్ భవనం నందు పెద్దాపురం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించ బడునని, పెద్దాపురం మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు పాల్గొంటారని వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు మరియు పెద్దాపురం పట్టణ వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

# కబ్జా కోరల్లో ఇరిగేషన్ స్థలాలు







**- శనివారం వచ్చిందంటే రక్త చరిత్రే**
**- బొబ్బర్లంక నుంచి రావులపాలెం వరకు ఆక్రమణలు**
**- చోద్యం చూస్తున్న ఇరిగేషన్, ఆర్అండ్బి అధికారులు**

**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** ఇరిగేషన్ ఆర్అండ్బి అధికారులు మామూలు మత్తులో జోగుతుండడంతో బొబ్బర్లంక అమలాపురం రాష్ట్రీయ రహదారి బొబ్బర్లంక నుంచి రావులపాలెం వరకు ఇరిగేషన్ స్థలాలు, ఆర్ అండ్ బి రోడ్లు కబ్జాకు గురవుతున్నాయి కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నిత్యం లక్షలాదిమంది భక్తులు తరలివస్తుండడంతో బొబ్బర్లంక ఆర్ అండ్ బి రోడ్డు వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. రోడ్డు వెంబడి ఉన్న ఇరిగేషన్ స్థలాలను కొందరు అక్రమార్కులు ఆక్రమించుకుని రాత్రికి రాత్రే శాశ్వత కట్టడాలు నిర్మించి వాటిని దర్జాగా రోజుకు 800 అద్దెకు ఇచ్చి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. బ్రాందీ షాప్ సమీపంలో రోడ్డు మీదే వివిధ దుకాణాలు పెట్టి రోడ్లను కూడా ఆక్రమించి అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ వ్యాపారాలు చేసుకుంటున్నారు దీంతో వాహనదారులు అటు వెళ్లాలంటే హడలెత్తిపోతున్నారు అలాగే వద్ధిపర్రు నుంచి ఆత్రేయపురం వరకు రావులపాలెం నుంచి వాడపల్లి వరకు కోట్లాది రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్లు కూడా ఆక్రమణలకు గురవుతున్నాయి కొద్దిపాటి జాగా ఉంటే వాటిపై అక్రమార్కులు కన్నేసి శాశ్వత కట్టడాలు నిర్మిస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డుకు రక్షణగా ఇరువైపులా ఏర్పాటు చేసే బెర్మలుతో పాటు మరో రెండు అడుగులు రోడ్డు ఆక్రమించి రేకుల షెడ్లు ఏర్పాటు చేస్తున్న అర్ అండ్ బి అధికార యంత్రాంగం నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది రోడ్లపై రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇరుకు దారుల్లో ప్రమాదాల బారినపడి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి శనివారం వచ్చిందంటే ట్రాఫిక్ రద్దీతో బొబ్బర్లంక రావులపాలెం ఆర్ అండ్ బి రోడ్డు పై ఏ క్షణాన ఏం జరుగుతుందో జరిగే ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. ఇటీవల జిల్లాలో ఆక్రమణలపై జాయింట్ కలెక్టర్ నిశాంతి సమావేశం ఏర్పాటు చేసి ఆక్రమణలు పై చర్యలు తీసుకోవాలని కోరడం కూడా జరిగింది అయినా మండల స్థాయి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సోషనీయం ఆక్రమణలకు గురవుతున్న ఇరిగేషన్ ఆర్ అండ్ బి స్థలాలు కుచించుకుపోతున్న పంట కాలువలను రక్షించాలంటే రాజకీయ నాయకుల జోక్యం లేకుండా జిల్లా అధికార్లు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కబ్జాదారుల కోరల నుండి ఇరిగేస్తున్న ఆర్ అండ్ బి స్థలాలు ఆక్రమణలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## శాఖంబరి అవతారంలో ముత్యాలమ్మ అమ్మవారు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నేల్లిపాక గ్రామంలో వెలిసిన ముత్యాలమ్మ తల్లి అమ్మవారు శుక్రవారం శాఖంబరి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ అమ్మవారికీ గత కొన్ని సంవత్సరాలుగా ఉత్సవలను అంగరంగ వైబోవంగా నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా అమ్మవారికి పసుపు కుంకుమలతో పూలు, పండ్లతో చీర సారెలను అందజేశారు.

గ్రామంలోని భక్తులు మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారి నామస్మరణం చేసుకుంటూ మేళతాళాలతో ఊరేగింపుగా సారెను అమ్మవారికి అర్పించారు. ప్రతి ఏటా జరిగే కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవ పౌండషన్ మహిళ విభాగం, నెల్లిపాక గ్రామస్తులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలు అనుసరించాలి



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు జిల్లా కోర్ట్ ఆవరణ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మి జిల్లా కోర్టు కార్యాలయంలో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విషయంలో గౌరవ సుప్రీం కోర్టు వారి ఆదేశాలను అనుసరించాలని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అధ్యక్షతలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రివెన్యూ అధికారులు మరియు పోలీసు అధికారులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. “మోటారు వాహనాల చట్టం, 1988” మరియు “హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్ స్కీమ్, 2022” నిబంధనలను అనుసరిస్తూ బాధితులకు పరిహారం అందించేందుకు ఈ కమిటీలో ప్రతి ఒక్కరూ వారి సహకారాన్ని అందించాలని అన్నారు. ఈ సదస్సులో కాకినాడ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎం.జి.వి భాస్కర్ రావు గారు, చింతూరు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎం. పంకజ్ కుమార్ , అమలాపురం ఆర్.డి.ఒ కె. మాధవి , కొత్తపేట ఆర్.డి.ఒ పి. శ్రీకర్ , రామచంద్రపురం ఆర్.డి.ఒ డి.అఖిల, పెద్దాపురం ఆర్.డి.ఒ కె.శ్రీరమణి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికార్లు మరియు పోలీస్ అధికార్లు, రాజమహేంద్రవరం ట్రాఫిక్ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ దారులు ఎరువుల దుకాణంపై కేసు నమోదు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయశాఖ మరియు విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల నాణ్యతను తనిఖీ చేసే బాగంగా ఏలేశ్వరం మండలంలో లింగపర్తి గ్రామంలో గల శ్రీ కనకమహాలక్ష్మీ ఎరువులు, జనరల్ స్టోర్స్ వ్యాపారం నిర్వహిస్తున్న ఎరువులు విత్తనాలు, పురుగు మందులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వారి తనిఖీల్లో ఎరువులలో నిల్వల వత్యాసాలను గుర్తించి, సరియైన ఫా మ్ ‘%గా%’ లు లేవని నిర్ధారించి 15,63,200 రూపాయల విలువ గల స్టాకు 66.5 మెట్రిక్ టన్నులు ను తదుపరి ఆదేసాలు వచ్చే వరకూ సరుకు అమ్మరాదని సూచించారు. అలాగే1,18,513 రూపాయల స్టాకు 15.725 మెట్రిక్ టన్నుల నందు వ్యత్యాసాలకు గాను సదరు డీలరు పై 6%గా% కేసు నమోదు చేశారు సరియైన పీసీలు లేని కారణంగా పురుగు మందులకు సంబంధించి 2,12,100 రూపాయల విలువైన 128 లీటర్ల పురుగు మందుల అమ్మకాలను నిలిపి వేయడమైనది. ఈ తనికీలో వ్యవసాయశాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు సాంసి, విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ సీఐ శివ రామకృష్ణ , మండల వ్యవసాయ అధికారి నరసింహం, వ్యవసాయ విస్తరణ అధికారి సత్యదుర్గ, రాజకుమార్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఖండవల్లి ఎస్సీ బాయ్స్ హాస్టల్ను తనిఖీ చేసిన ఎంపీడీవో పద్మజ



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను మాస్ శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా పెరవలి ఎంపీడీవో కే యు ఆర్ ఎల్ పద్మజ జూలై 18వ తేదీ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహాల్లో హాజరు ఎంతమంది ఉన్నారు వసతులు ఎలా ఉన్నాయి కిచెన్లో పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. మరుగుదొడ్లు పరిశుద్ధంగా ఉన్నాయి లేదా పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉన్నాయో లేదో పరిశీలించారు. ఫుడ్ మెనూ అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు యూనిఫాం పుస్తకాలు, షూస్ ,బ్యాగ్ అందరికీ అందినాయ లేదా అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని శానిటేషన్ చేయించమని చెప్పారు. మాస్ శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందుకు అనుగుణంగా పనిచేయమని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ ఆనందరావు , పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## క్లీన్ అండ్ గ్రీన్ స్పెషల్ డ్రైవ్




**పెరవలి, మేజర్ న్యూస్ :** క్లీన్ అండ్ గ్రీన్ స్పెషల్ డ్రైవ్లో భాగంగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కానూరు ఎస్సీ బాలు హాస్టల్ మరియు బీసీ గర్ల్స్ హాస్టల్ నందు పరిసరాలను శుభ్రపరిచి కలుపు మొక్కలను పిచ్చి మొక్కలను తొలగించి కలుపు మందు కొట్టించడం జరిగింది అలాగే మరుగుదొడ్లను శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భావన మధు పూర్ణ చందు,గ్రామ కూటమి నాయకులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కుమార్ ,పంచాయతీ కార్యదర్శి రాంబాబు, వార్డెన్లు వినోద రావు,శాంత కుమారి, కోలా సీతయ్య నాయుడు, బూరుగుపల్లి రాజు, భావన రవికుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు కర్తవ్యాన్ని,లక్ష్యాలను సాధించే దిశగా పయనించాలి

**–ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన సి.ఎస్.ఇ., ఇఇఇ బ్రాంచ్ లకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు నేటి నుంచి తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థి తల్లిదండ్రుల సమావేశంలో ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు తమ కర్తవ్యాన్ని లక్ష్యాలను నిరంతరం గుర్తెరిగి మసలుకోవాలి అన్నారు. ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేర్చేది విద్య మాత్రమే అని అన్నారు. ఆదిత్య పై అపార నమ్మకంతో తమ చిన్నారులను తమ సంస్థలో చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థి ఉన్నతికి ఆదిత్య యాజమాన్యం ఎల్లవేళలా కృషి చేస్తుందని అయితే తల్లిదండ్రులు మీ వంతు సహకారం ఆదిత్యకు అందిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం ఎంతో సులభం అని తెలిపారు. విద్యారుల తల్లిదండ్రులు తమ తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తరచు కళాశాలకు వచ్చి వారి యొక్క విద్యా పరమైన మరియు హాజరు తదితర సమాచారం తెలుసుకోవాలని పాలిటెక్నిక్ విద్యార్థులు అధిక శాతం పేద, దిగువ మధ్యతరగతికి చెందిన కుటుంబాలకు చెందిన వారు కావున విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలి అని క్రమశిక్షణతో ఏ రోజు పాఠాలను ఆ రోజు అవగతం చేసుకుని సందేహాలను ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకుంటే ఉత్తీర్ణత సాధించడం పెద్ద కష్టం కాదు అని మంచి కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగంతో మీ చిన్నారులను తీర్చిదిద్దటానికి మీరు మేము కలిసి ముందుకు సాగాలని సూచించారు. పాలిటెక్నిక్ పట్టాతో పాటు మంచి వార్షిక ఆదాయంతో ఉద్యోగం అందిస్తున్న నమ్మకమైన కళాశాల ఆదిత్య అని అందుకు ఆదిత్య తీసుకుంటున్న ప్రణాళిక బద్ధమైన చర్యలే అని అన్నారు. విద్యార్థి యొక్క నియమావళి ఆదిత్య యొక్క నిబంధనలు హాజరు యొక్క ప్రాముఖ్యత వారాంతపు నెలవారీ పరీక్షల వివరాలు తదితర విషయాలను గురించి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.టి.వి.ఎస్.కుమార్ తెలిపారు. 2012-2015 బ్యాచ్ మెకానికల్ స్టూడెంట్ మహ్మద్ నయీమ్ మాట్లాడుతూ ఆదిత్యలో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం వల్లనే నేడు 25 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం చేస్తున్నాను అని, తన సోదరి ఇదే ఇంజనీరింగ్ కళాశాలలో చదివి తాను కూడా ఉద్యోగం చేస్తుందని నేడు తన మేనల్లుడిని జాయిన్ చేయడం కోసం వచ్చి మీముందు సగర్వముగా మాట్లాడగలుగుతున్నాను అంటే ఆదిత్య ఇచ్చిన ఈ జీవితం అని ఆనందం వ్యక్తం చేసారు. అదే విధంగా ఒక పేరెంట్ మాట్లాడుతూ తన ఇద్దరు పిల్లలు ఆదిత్యలో చదివి అత్యున్న స్థాయికి చేరుకున్నారని వివరించారు. అనంతరం ఆదిత్య తరుపున వారిని దుశ్శాలువతో సత్కరించారు. ఆదిత్యలో తమ విద్యార్థులకు ప్రవేశం లభించడం ఆనందదాయకం అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కళాశాల డీన్ .ఏ.మాధవరావు. వివిధ విభాగాల అధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. సతీష్ తన ప్రసంగంలో విద్యార్థికి ఉండవలసిన లక్షణాలు, దీక్ష, పట్టుదల గురించి వివరించారు. తాను ఏమి కావాలనుకుంటున్నారు అనే విషయంపై నిర్దిష్టమైన అభిప్రాయం ఏర్పాటు చేసుకుని ఆ మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. వివిధ నాయకుల జీవితంలో జరిగిన సంఘటనలు ఉదహరిస్తూ సభికులను ఎంతగానో ఆకట్టుకుంది.

# బీసీ కాలేజి హాస్టల్ విద్యార్థులు బాధలు వర్ణాతీతం

**– హాస్టల్‌ను తనిఖీ చేసిన ఆర్డిఓ శ్రీరమణి, ఎంపీడీవోలు**



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక సుధా కాలనీలో గల బీసీ హాస్టల్ విద్యార్థినిల బాధలు వర్ణనాతీతం, 80 మంది విద్యార్థినీలకు మూడు బాత్రూములకు, రెండు బాత్రూములు మాత్రమే పనిచేస్తున్న వైనం, భోజనాల విషయానికి వస్తే అర కోరగానే భోజనాలు ఇస్తున్న దుస్థితి అని విద్యార్థినిలు గగ్గోలు పెడుతున్నారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ఆర్డిఓ కే శ్రీ రమణి , ఎంపీడీవో డి శ్రీలలితలు హాస్టలకు వెళ్లి విద్యార్థినులతో మాట్లాడి సంబంధిత సిబ్బంది పై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే హాస్టల్లో సౌకర్యాలతో పాటు, మంచి ఆరోగ్యకరమైన భోజనం అందేలా ఏర్పాట్లు చేశారు. వెంటనే ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టారు. ఇటీవల విద్యార్థులు వార్డెన్‌ను ప్రశ్నిస్తున్నారనే అక్కుశతో విద్యార్థినీలపై చేయి చేసుకున్నట్లు ఉన్నతాధికారులకు విద్యార్థినిలు తెలిపారు.

# కనీస వేతనాలు అమలు చేయాలి

– జిజిహెచ్‌లో సెక్యూరిటీ గార్డ్సును పర్మినెంట్ చేయాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధ సంఘం జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షులు కే.వీ.రామయ్య అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం జీజీహెచ్‌లో క్యాంటీన్ వద్ద జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి బి.స్వామిబాబు హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జీవో ప్రకారంగా జీతాలు 18,600 మంజూరు చేయాలని, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సక్రమంగా అమలు చేయాలని, సీ.యల్స్, వీక్లీ ఆఫ్‌లు అమలు చేయాలని, 10 తారీకు లోపు జీతాలు మంజూరు చేయాలని, రెండు జతలు యూనిఫామ్ అందచేయాలని ఆయన అన్నారు. సెక్యూరిటీ గార్డ్ కార్మికులు ప్రమాదానికి గురి అయితే వారికి సెలవులతో కూడిన జీతాలు మంజూరు చేయాలని, ప్రభుత్వ సామాన్య హాస్పిటల్ లో పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉందని, పార్కింగ్కు స్థలం కేటాయించకపోవడం వల్ల సెక్యూరిటీ గార్డ్స్ తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారిపై దాడులు జరుగుతున్నాయని ఉన్న స్థలాన్ని పరిమితికి మించిన టెండర్ పెంచడం వల్ల పార్కింగ్ స్థలం తీసుకొనుట ఎవరో ముందుకు రావడంలేదని, ఆసుపత్రిలో పార్కింగ్ స్థలం కేటాయించేందుకు హాస్పటల్ సూపరిండెంట్, జిల్లా కలెక్టర్ గారు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఏళ్ల తరబడి పనిచేస్తూ, ప్రజలకు ఆసరాగా ఉంటూ వారి సర్వీస్ సేవలను గుర్తించి ఆసుపత్రి అభివృద్ధి అవసరతను బట్టి సెక్యూరిటీ గార్డ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రసాద్ అన్నారు. స్వామిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పెండింగ్లో ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని, ప్రమోషన్లు కల్పించాలని, ఆసుపత్రిలో పరికరాల కొరత తీర్చాలని, సెక్యూరిటీ గార్డ్ జీతభత్యాల్లో ఇప్పటికే తేల్చకపోవడం సరైన పద్ధతి కాదని, సెక్యూరిటీ గార్డ్ ఉద్యమానికి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్.అనిల్, మధు, జాన్ బాబు, రమణమ్మ, ధర్మ, రాజ్యలక్ష్మి, కుమారి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ స్వామిని పరామర్శించిన టిడిపి నేతలు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన ఘోర ప్రమాదంలో గాయాలతో బయటపడి చికిత్స అనంతరం విశ్రాంతిలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ దొంగ స్వామిని టిడిపి నేతలు పలకరించారు. విధి నిర్వహణలో హైదరాబాద్ వెళుతూ మార్గమధ్యలో కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్సై కానిస్టేబుల్ మృతి చెందడంతో చాలా విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఇదే వాహనంలో ప్రయాణిస్తున్న స్వామి, మరో కానిస్టేబుల్ ప్రమాదం నుండి బయటపడి కోలుకుంటున్నారు. కుటుంబ సభ్యులను మీ అందర్నీ కలుసుకునే అవకాశం ఆ భగవంతుడు కల్పించాడని తనకు పునర్జన్మ ప్రసాదించినట్ల అయిందని చాలా సంతోషదాయకమని స్వామి అన్నారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సయ్యపరాజు రామకృష్ణంరాజు, గుబ్బల మూర్తి, బొక్క ప్రసాద్ తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.

## స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన

**– సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** దేశంలో, రాష్ట్రంలో కరెంట్ బిల్లుల దందా సాగుతుందని, స్మార్ట్ మీటర్లు పేరుతో ఆదాని ఆస్తులు పెంచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగం పన్నుతున్నారని సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ ఆరోపించారు. సిపిఐ దశల వారి పోరాటాలలో భాగంగా స్మార్ట్ మీటర్ల నమూనాలను పగులగొట్టి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ పిఠాపురం స్థానిక ఉప్పాడ సెంటర్లో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సాకా రామకృష్ణ మాట్లాడుతూ వినియోగదారులకు ఇబ్బందిగా మారిన స్మార్ట్ మీటర్లు బిగింపు నిలిపి వేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు అంటే ఏంటో ప్రజలకు తెలియపరచకుండా దౌర్జన్యంగా షాపులకు బిగించడం జరుగుతుందని, ఈ మీటర్ల ద్వారా అధిక కరెంట్ బిల్లు ప్రజలపై భారం పడే అవకాశం ఉందని, అందుకే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో టిడిపి పార్టీ అందుకున్న బాదుడే బాదుడు నినాదం ఇప్పుడు ఎందుకు వినబడడంలేదని ప్రశ్నించారు. ఈ స్మార్ట్ మీటర్లు తక్షణమే నిలిపివేయకపోతే ప్రజలతో కలిసి దశల వారీ ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గొల్లప్రోలు కార్యదర్శి పాలిపి డాక్టర్ బాబు, మహిళా సమైక్య నాయకురాలు కేస అరుణ, పేపకాయల ప్రసాద్, బల్లిపాటి శ్రీను, గంధం సుబ్రహ్మణ్యం, పెదపాటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.


## పాదగయా క్షేత్రాన్ని దర్శించుకున్న డాక్టర్ సరితా రెడ్డి





**పిఠాపురం, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయా క్షేత్రాన్ని... హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎరుముని సరితా రెడ్డి బంధుమిత్ర సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరితా రెడ్డి మిత్ర బృందానికి ఆలయ అర్చకులు క్షేత్ర విశిష్టతను తెలిపి, ప్రత్యేక ఆశీర్వచనములు, తీర్థ ప్రసాదములు అందజేశారు. పాదగయ క్షేత్ర విశిష్టత, ఆలయ ఇతర ప్రత్యేకతలపై డాక్టర్ సరిత రెడ్డి మిత్ర బృందం సంతోషం వ్యక్తం చేశారు.

# చేయూత సంస్థకు ద్వారంపూడి రూ.లక్ష విరాళం



కాకినాడ,మేజర్‌న్యూస్ : చేయూత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సేవా కార్యక్రమాలు విజయవంతంగా పేదలకు అందాలన్న సదాశయంతో ద్వారంపూడి చారిటబుల్ ట్రస్ట్ అధినేత ద్వారంపూడి వీరభద్ర రెడ్డి మాధురి దంపతులు లక్ష రూపాయలు విరాళాన్ని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.రవికుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ పేదలకు విద్య నేర్పించి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని, సమాజానికి ఉత్తమ పౌరులు అందించడానికి కూడా నిరంతరం వివిధ కార్యక్రమాల ద్వారా యువతను చైతన్య పరిచే అంశాలు ప్రశంసనీయమని అన్నారు. ఈ సంస్థలో ఉపాధ్యాయ వర్గానికి చెందిన సభ్యులతోపాటు సమాజంలో వివిధ వర్గాలకు చెందిన పేరుంచిన వ్యక్తులు కూడా ఉండటం సమాజ అభివృద్ధికి ప్రధాన కారణంగా ద్వారంపూడి ప్రస్తావించారు. ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూ స్వచ్ఛందంగా అనాథ మరియు నిరుపేద చిన్నారులను విద్య నిమిత్తం దత్తత తీసుకొని ఉచిత విద్య వసతి భోజన సదుపాయాలతో 60 చిన్నారులకు అండగా నిలుస్తున్నారని, కాకినాడ మరియు పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీ స్త్రీలకు మరియు రోగుల సహాయకులకు నిత్యాన్నదాన కార్యక్రమం ద్వారా అన్నార్తుల ఆకలి తీరుస్తున్న చేయూత సంస్థకి ఆర్థిక సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని ద్వారంపూడి అన్నారు. తమ సంస్థ ద్వారా కూడా ప్రతి సంవత్సరం పాఠశాల ప్రారంభ సమయానికి ఉచిత నోటు పుస్తకాలను కూడా వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నామని, అదే కాకుండా ఆర్థిక సహకారాన్ని కూడా పలు అంశాలపై నేరుగా ఆ పేరెంట్స్‌కు చెక్కుల రూపంలో అందిస్తున్నామని ద్వారంపూడి ప్రస్తావించారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకులు నల్లమిల్లి మాచారెడ్డి మాట్లాడుతూ చేయూత సంస్థ ద్వారా పలు రంగాలలో అందరినీ ఆదుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వృత్తి మరియు సామాజిక బాధ్యతను ఈ సంస్థ సభ్యులు అంకిత భావంతో అమలు చేస్తున్నారని అభినందించారు. రోటరీ చేయూత భవనంలో చిన్నపిల్లలకు ఉచిత విద్య నభ్యసించడమే కాక వసతి భోజన సదుపాయం కూడా కల్పిస్తూ వారికి ఉత్తమ విద్య అందించడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం శ్లాఘనీయమని మాచారెడ్డి అన్నారు. చేయూత వ్యవస్థాపకులు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ దాతల సహకారంతో పిల్లలకు ఉత్తమ విద్యతో పాటు మహిళలకు మరియు ఇతర కార్యక్రమాల రూపంలో గత కొన్ని సంవత్సరాలుగా కోట్లాది రూపాయల విలువచేసే సేవా కార్యక్రమాలను అందించడం జరిగిందని చెప్పారు. వైద్యులు తమ సేవలను స్వచ్ఛందంగా పిల్లలకు అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న కృషి ఎప్పటికీ మరువలేమని డాక్టర్ రవి కుమార్ అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అలీమ్, కోశాధికారి చింత నారాయణ మూర్తి, సభ్యులు అఖిల్,భార్గవ్, స్వామి, వీరబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం

– కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



కాకినాడ, మేజర్ న్యూస్ : పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన తొండంగి మండలంలో స్థానిక శాసనసభ్యురాలు యనమల దివ్యతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఆయన కృష్ణాపురం గ్రామంలో నాబార్డ్ నిధులు 3 కోట్ల వ్యయంతో కృష్ణాపురం నుండి ఎల్లయ్యపేట వరకు నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించారు, అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైతులకు సబ్సిడీపై డ్రోన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎల్లయ్య పేట గ్రామంలో ఎంపీ లాడ్స్ నిధులు రూ. 40 లక్షలు వ్యయంతో నిర్మించనున్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమల్లో లో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం, పింఛన్లు పెంపు,గ్యాస్ సిలిండర్లు, మత్స్యకార భరోసా తదితర పథకాలు అమలు చేయగా, త్వరలోనే ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేస్తామన్నారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిధులు, ఉపాధ హామీ పథకం నిధులతో పాటు ఎంపీ లాడ్స్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం

– 'డయల్ యువర్ ఈవో'లో చక్రధరరావు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం తిరుమల, షిర్డీ తరహాలో కంపార్ట్మెంట్లు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధరరావు తెలిపారు. భక్తుల నుండి సమస్యలను సూచనలను సలహాలను స్వీకరించేందుకు శుక్రవారం ఏర్పాటుచేసిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈ అంశాన్ని వెల్లడించారు. భీమవరం నుంచి మురళి అనే భక్తుడు చేసిన ఫోన్ కాల్ కు స్పందించిన సందర్భంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ ఈ అంశాన్ని తెలిపారు. సుప్రభాత సేవకు సంబంధించి పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు గాను ప్రతి శనివారం సుప్రభాత సేవ టికెట్లు ముందటి ఆదివారం ఉదయం 9 గంటలకు ఆన్లైన్లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. గతవారం రూ.200 టికట్లు తీసుకున్న భక్తుల రద్దీ అధికంగా ఉండడం గమనించి మరిన్ని క్యూ లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శనివారం వచ్చే లక్షలాది భక్తుల కోసం తాగునీటి సౌకర్యం, చిన్నపిల్లలకు పాలు, క్యూలైన్లలో భక్తుల కోసం ఫ్యాన్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరుగుదొడ్ల సంఖ్యను సైతం పెంచామన్నారు. లగేజ్ కౌంటర్ కు సంబంధించి గతంలో తాను ఎదుర్కొన్న సమస్యను జగ్గంపేట నుంచి సతీష్ అనే భక్తుడు తెలుపగా స్వయంగా తానే వెళ్లి సమస్యను పరిశీలించి పరిష్కరిస్తానన్నారు. మొత్తం 20 వరకు వచ్చిన ఫోన్ కాల్స్ లో భక్తులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. వారు వెల్లడించిన సమస్యలను వెనువెంటనే పరిశీలించి పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 4.15కి మొదలయ్యే దర్శనాలు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతాయని స్వామివారి నివేదన కోసం ఒక్క పావుగంట మాత్రమే నిలుపుదల చేస్తున్నామని, ఆ తరువాత 12 గంటల 45 నిమిషాల నుంచి నుంచి మొదలుపెట్టి రాత్రి చివరి భక్తుడు దర్శనం చేసుకునే వరకు కొనసాగిస్తున్నామని తెలిపారు. డయల్ యువర్ ఈవో ద్వారా గాని లేదా నేరుగా గాని స్వామివారి భక్తులు చెప్పే సమస్యలకు ఇబ్బందులకు పరిష్కారం చూపడంతో పాటుగా సలహాలను తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.

## అంగనవాడి కేంద్రాల్లో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



పెరవలి, మేజర్ న్యూస్ : అజ్జరం ఉసులుమర్రు గ్రామాల్లో శుక్రవారం అంగన్వాడి కేంద్రాల్లో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండకుండా బాల్యవాహాలు చేయకూడదన్నారు. యుక్త వయసు రాకుండా చిన్న వయసులో వివాహాలు చేయటం వల్ల గర్భసంచి పెరిగి ఆరోగ్య సమస్యలు పిల్లల ఆరోగ్యంగా పుట్టకపోవడం అనారోగ్య సమస్యలు పలు సమస్యలు వస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ దేవిగా శ్రీ బాల త్రిపురసుందరి అమ్మవారు



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక దేవాలయం వీధిలో వేంచేసియున్న పురాతన శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానంలో అమ్మవారు శాకాంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసం మూడోవ శుక్రవారం సందర్భంగా శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానంలో అమ్మవారిని శాకాంబరిగా వివిధ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ పిల్లా సురేష్, కార్యనిర్వహణాధికారి ఆర్.రాజేశ్వరరావు పేర్కొన్నారు. సుమారు పది టన్నుల కూరగాయలు, పండ్లతో అమ్మవారిని అలంకరించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గ్రంధి బాబ్జి, మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, బొంగ నూకాలమ్మ, కోదూరి, కృష్ణ పెద్ద, నేమాని సత్యనారాయణ, గూడ్స్ ఆటో యూనియన్ అధ్యక్షులు వెలుగుబంటి వెంకటరమణ, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ గావించారు.

## వసతి గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజప్ప



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : బిసి వెల్ఫేర్ వసతి గృహాన్ని పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనిఖీ చేశారు. చరవాణిలో జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి ఇక్కడ పరిస్థితిని ఎమ్మెల్యే వివరించారు. వార్డెన్ సస్పెండ్ చేస్తున్నట్లు ఎమ్మెల్యేకు జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ సన్మోహన్ తెలిపినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.

# పరిశ్రమలకు, విద్యావ్యవస్థకు మధ్యనున్న అంతరాన్ని నిర్మూలించాలి









**– జెఎన్‌యు విసి ప్రొ.శాంతిశ్రీ ధూళిపూడి పండిట్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో 'ఓక్' ఉత్సవాలు సందర్భంగా 'రోల్ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ–2020 ఇన్ స్వర్ణాంధ్ర & వికసిత్ భారత్–2047' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వర్క్‌షాప్ శుక్రవారంతో ముగిసింది.

కార్యక్రమానికి ముఖ్య ఉపన్యాసకురాలిగా న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు) మొట్టమొదటి మహిళా ఉపకులపతి ప్రొ.శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ హాజరై మాట్లాడుతూ నూతన విద్యా విధానం 36 ఏళ్ల తర్వాత రూపొందించబడిందని, దీని వలన ప్రపంచీకరణపై అవగాహన కలుగుతుందని, అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. పరిశ్రమలకు నైపుణ్యాలతో కూడిన వ్యక్తుల అవసరం ఎంతో ఉందన్నారు. టర్కీ, చైనా దేశాలు ఎయిర్‌ఫోర్స్ గ్రౌండ్ మెయింటెనెన్స్ చేస్తున్న విధంగా భారతదేశం ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జెఎన్‌యు వంటి విశ్వవిద్యాలయాలు నోబుల్ అవార్డు గ్రహీతలను అందిస్తున్నాయన్నారు. పరిశ్రమలకు, విద్యావ్యవస్థకు మధ్యనున్న అంతరాన్ని నిర్మూలించి విద్యార్థులకు సాంకేతిక విద్యా నైపుణ్యాలను నేర్పించాలన్నారు. జెఎన్‌టియుకె వంటి ప్రముఖ విశ్వవిద్యాలయం ఏరోస్పేస్ సర్వీస్, డిఫెన్స్, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఎయిర్‌క్రాఫ్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఒకేషనల్, పబ్లిక్ డిజైన్ మొదలగు కోర్సులను అందించి ఆధునికతకు పెద్దపీట వేయాలన్నారు. దీని వలన ఆర్థికాభివృద్ధికి చేయూతనివ్వచ్చునన్నారు. రాబోయే యుద్ధాలను భారతీయ ఇంజనీర్లు తమ శక్తి మేరకు అన్వేషణలు సాగించి వాటిని ఎదుర్కొనేలా సన్నాహమవ్వాలన్నారు.

హైదరాబాద్‌లోని ఇఫ్లూ ఉపకులపతి ప్రొ.ఎన్.నాగరాజు మాట్లాడుతూ భారతదేశంలో మిలియన్‌కు 260 మంది మాత్రమే శాస్త్రీయ నిపుణులు ఉండగా చైనాలో మిలియన్‌కు వెయ్యి మంది ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిశోధనకు ఎక్కువ నిధులు కేటాయించాలని, పరిశోధనపై కేవలం 0.64% మాత్రమే నిధులు కేటాయించడం జరుగుతుందని, కానీ చైనాలో 2.4%, జర్మనీలో 3%, సౌత్ కొరియాలో 4.8% నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. శాస్త్రీయ విద్యా విధానంపై అవగాహన కల్పించాలని, అధ్యాపకులకు శిక్షణా తరగతులు నిర్వహించి రీసెర్చ్ ప్రాజెక్ట్‌లు చేపట్టేలా ప్రోత్సహకాలు అందించాలన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ & అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఐఈపిఏ) మాజీ ఉపకులపతి ప్రొ.జె.బాలగంగాధర తిలక్ మాట్లాడుతూ 2047 వికసిత్ భారత్‌గా అభివృద్ధి చెందాలంటే ఉన్నత విద్యలో పలు మార్పులు తీసుకురావాలన్నారు. అన్వేషణ, సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి, సేవా రంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం మొదలగు వాటిని ఆర్థికాభివృద్ధి వైపు పయనింపజేలా చేయాలన్నారు. ఏ దేశమైతే ఉన్నత విద్యకు ఎక్కువ ఖర్చు పెడుతుందో ఆ దేశం ఆర్థికాభివృద్ధి చెందుతుందన్నారు. చిన్న చిన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలను విలీనం చేయాలని, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని, నాణ్యత లేని ప్రైవేట్ కళాశాలలను మూసివేయాలని, అధ్యాపకులను నియమించుకోవాలని, నాలుగు సంవత్సరాల డిగ్రీ ప్రోగ్రామ్‌లను ఆరంభించాలని, నాన్ ఇంజనీరింగ్ సబ్జెక్ట్‌లను ప్రవేశపెట్టి సోషల్ సైన్స్ మరియు టెక్నికల్ కోర్సులను కలిపి నేర్పించాలన్నారు. వరల్డ్ క్లాస్ యూనివర్శిటీలను నిర్మించడం కాకుండా ఉపాధి అవకాశాలు కల్పించే మార్గాలను అన్వేషించాలని, అధ్యాపకులకు శిక్షణనిప్పించి, వారికి విద్యార్థులకు నైపుణ్యాలను మెరుగుపర్చేలా మార్గదర్శకాలను నిర్దేశించాలన్నారు. పూర్వ విద్యార్థి ప్రొ.ఎన్ఎంకె.భట్టా మాట్లాడుతూ సోలార్, న్యూక్లియర్, థర్మల్ విద్యుత్ ద్వారా గ్రీన్ ఎనర్జీను పెంపొందించాలని, ఆంధ్రప్రదేశ్‌లో వనరులకు కొరత లేదని, పరిశ్రమలను స్థాపించుటకు భూసేకరణ చేపట్టాలన్నారు. పుష్కలంగా ఉన్న నదీజలాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయాలని, కొత్త సీపోర్టులను నిర్మించాలన్నారు. అలాగే ఎక్కువ ఐక్యూ ఉన్న యువత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారేనని, రాష్ట్రాభివృద్ధికి వారి నైపుణ్యాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఫ్రాన్స్ వంటి దేశం రక్షణా పరికరాలను ఇతర దేశాలకు విక్రయిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించిందని, 2047కు భారతదేశం ఆ స్థాయికి చేరుకునేందుకు ప్రయత్నాలు చేపట్టాలన్నారు. అనంతరం 'రోల్ ఆఫ్ అకడమీషియన్స్ టు రియలైజ్ ద ఆబ్జక్టివ్స్ ఆఫ్ స్వర్ణాంధ్ర & వికసిత్ భారత్–2047' అనే అంశంపై ప్యానల్ డిస్కషన్ నిర్వహించారు. జెఎన్‌టియుకె పూర్వ విద్యార్థి ప్రొ.పి.ఉదయభాస్కర్ అధ్యక్షత వహించిన ఈ ప్యానల్ డిస్కషన్‌లో ఆంధ్రా యూనివర్శిటీ ఉపకులపతి ప్రొ.జి.పి.రాజశేఖర్, కృష్ణా యూనివర్శిటీ ఉపకులపతి ప్రొ.కె.రాంజీ, పూర్వ విద్యార్థులు జి.కొండలరావు, కె.నాగిరెడ్డి, ఇడెల్కో సిఇఓ ఎం.శ్రీనివాస ప్రసాద్ (ఆస్ట్రేలియా), బిటిహెచ్ స్వీడన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వేల్పుల గురుదత్‌లు పాల్గొన్నారు. వీరి సమక్షంలో ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ 'ఓక్' జూబ్లీ ఉత్సవాల లోగోను ఆవిష్కరించి ప్యానల్ నిపుణులకు సన్మానం గావించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్, రెక్టార్ ప్రొ.వి.వి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొ. ఆర్.శ్రీనివాసరావు, ఓఎస్‌డి ప్రొ. డి.కోటేశ్వరరావు, 'ఓక్' ఉత్సవ కమిటీ ఛైర్మన్ ప్రొ.పి.ఉద యభాస్కర్, వైస్ ఛైర్మన్ ప్రొ. ఎస్.శ్రీనివాస కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ. కె.పద్మరాజు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, పరిశ్రమల ప్రతినిధులు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్రటరీ & కరస్పాండెంట్స్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ రిజర్వేషన్‌లో ఎలుకలకు అన్యాయం

**– సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలి**
**– జిఓ నెం–3లో సమాన హక్కులు కల్పించి నిరుద్యోగ ఎరుకలను ఆదుకోవాలి**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏకలవ్య ఎరుకుల సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం రావులపాలెం ఇందిరా కాలనీ వద్ద గల ఎస్సీ కమ్యూనిటి భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మానుపాటి గోవిందు, సంఘడాల వెంకటరమణ, మానుపాటి రామక్రృష్ణ, జెఎసి ఉద్యోగ సంఘాలు అధ్యక్షుడు అమలదాసు శ్రీను హాజరయ్యారు. తొలుత ఏకలవ్య చిత్రపాఠానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈసందర్భంగా సభలో కీలక అంశాలను ప్రస్తావించి మాట్లాడారు. బీసీ కులాలుగా గుర్తింపు పొందిన పరికి ముగ్గుల, పాముల, మందుల వారు ఎస్టీ కులస్థులు కాదని స్పష్టంగా పేర్కొనబడినా, వారు ఎస్టీ దొంగ సర్టిఫికెట్లు సృష్టించుకుని ప్రభుత్వ రిజర్వేషన్లను, ప్రయోజనాలను దక్కించుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇది అసలు ఎస్టీ కులాలకు తీరని నష్టం కలిగించే అంశమని, దొంగ సర్టిఫికెట్లను కలిగి ఉన్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవలన్నారు. అసలైన హక్కుదారులకు న్యాయం చేయాలి అని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. దీని కారణంగా ఏజెన్సీ ప్రాంతాల వారికి లబ్ది చేకూరుతుందని మైదాన ప్రాంత వాసులమైన మా ఎరుకల జాతి తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందారు. ఈ సమావేశం ద్వారా ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యపై ఆహ్వానించాలనే సంకల్పంతో తీర్మానాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. త్వరలోనే జిల్లా కలెక్టర్‌కు, ఆయా ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మొగిలి నాగమునియ్య, భారత జాజి, మానుపాటి సత్తిబాబు, గాధా రాంబాబు, కంపశెట్టి దుర్గాప్రసాద్, గాధా నాని, సింగం గోవిందు, అమలదాసు రాంబాబు, అధికసంఖ్యలో సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో గ్రీవెన్స్ కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే నిమిత్తం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారులు జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్ హాజరై వివిధ శాఖల ఉద్యోగుల నుంచి వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా డీఆర్వో వెంకట రావు మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే నిమిత్తం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 26 దరఖాస్తు అందయాన్నారు. ఈ వినతుల పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతినెల మూడవ శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివేకనంద సమావేశం మందిరంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలతో అన్నవరంలో అర్చకుడు సస్పెండ్



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ఓ ఫోటో కారణంగా అన్నవరం దేవస్థానంలో ఓ అర్చకుడి ఉద్యోగం ఊడింది. అన్నవరం దేవస్థానంలోని కనకదుర్గ ఆలయంలో హరగోపాల్ అనే వ్యక్తి అర్చకుడిగా పనిచేస్తున్నారు. అయితే హరగోపాల్ ఆలయంలోని నెయ్యి డబ్బాలను అనుమతి లేకుండా తరలించే ప్రయత్నం చేశారని ఆరోపణలు వచ్చాయి. పూజకు వాడే నెయ్యిని అన్నవరం దేవస్థానం స్టోర్స్ నుంచి హరగోపాల్ అనుమతి లేకుండా తీసుకుని.. కొండ కింద ఉన్న తొలిపావంచాల వద్దకు తెచ్చారని.. మూడు డబ్బాల నెయ్యిని కారులో ఎక్కించి తరలించే ప్రయత్నం చేశారనే ఆరోపణలు వచ్చాయి. కారులో ఎక్కిస్తున్న సమయంలో కొంతమంది ఫోటో తీసి.. హరగోపాల్ వ్యవహారంపై అన్నవరం దేవస్థానం ఈవోకు ఫిర్యాదు చేశారు. దీంతో హరగోపాల్ మీద వచ్చిన ఆరోపణలపై ఈవో విచారణ జరిపించారు. ఈవ్యవహారంపై విచారణ జరిపిన అధికారులు.. నిజమేనని నిర్ధారించడంతో హరగోపాల్‌ను ఆలయ అర్చక విధులనుంచి సస్పెండ్ ఈవో వి. సుబ్బారావు ఆదేశాలిచ్చారు.

**తిరుమల తరహాలో అన్నవరంలో రిజిస్ట్రేషన్**

మరోవైపు తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే అన్నవరం సత్యదేవుని ఆలయంలోనూ రిజిస్ట్రేషన్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే.

అన్నవరం సత్యదేవుని ఆలయంలో వివిధ సేవలు చేసేందుకు ఆసక్తి చూపించేవారి కోసం రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రధానాలయంతో పాటుగా అన్నదానం, భక్తులకు మంచినీటి పంపిణీ వంటి సేవలు చేసేందుకు ఆసక్తి కలిగినవారు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ఆలయ అధికారులు సూచించారు. పూర్తి వివరాల కోసం పీఆర్వో కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# పరిశ్రమల్లో ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రమాదకర పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ నిర్వహించడంతోపాటు పరిశ్రమలకు దగ్గరలో ఉంటున్న ప్రజలకు పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాలపై అవగాహన కల్పించేలా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షోభ నివారణ కమిటీ సమావేశం డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. జిల్లాలో ఉన్న ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలు తీరు, ప్రమాదకర రసాయనాలు తయారీ, నిల్వల వివరాలు, ప్రమాద సంఘటనలు చోటు చేసుకునే సందర్భాల్లో పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ ఇతర వివరాలపై పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక, ఏపీఐఐసీ, కార్మిక, వ్యవసాయం, వైద్య ఆరోగ్యం తదితర శాఖలతో పాటు జిల్లాలోని వివిధ ప్రమాదకర పరిశ్రమల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా చర్చించారు. జిల్లాలో ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతకు సంబంధించి తీసుకున్న చర్యలను డిప్యూటీ చీఫ్ ఇనిస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డీవీవీఎస్.నారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో పలు జిల్లాలుతో పాటు హైదరాబాద్‌లోని పరిశ్రమల్లో చోటుచేసుకున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఉన్న ప్రమాదకర పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రధానంగా 15 ప్రమాదకర పరిశ్రమ (హజార్డ్స్) లను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రాముఖ్యంగా ఈ పరిశ్రమలకు అనుకుని ఆవాసాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు అనుసరించాల్సిన విధానాలపై విస్తృత అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. ప్రమాదాలను ముందుగానే పసిగట్టి, సిబ్బందిని అప్రమత్తం చేసేలా ప్రమాదకర పరిశ్రమల్లో అలారం, సెన్సార్ వ్యవస్థ ఇతర భద్రత వ్యవస్థలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్రకారం అన్ని ప్రమాదకర పరిశ్రమల్లో ప్రమాద సంఘటనలకు తగిన ఎక్విప్మెంట్ సిద్ధంగా ఉంచాలని జిల్లా ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ తయారీకి ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

సమావేశంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పీవీఎస్.రాజేశ్, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎం. శంకర రావు, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, వైద్య ఆరోగ్యశాఖ డీఎంహెచ్ఓ డా.జె. నరసింహ నాయక్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు ఇండియన్ ఆయిల్, రిలయన్స్, ఓఎన్జీసీ, సాయి సంహిత స్టోరేజ్, కోరమండల్ ఇంటర్నేషనల్, రాక్ సిరామిక్స, ఏఎం గ్రీన్ అమ్మోనియా, మహతి స్టోరేజ్ ప్రతినిధులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీఆర్ లాంటి మహానటుడు మళ్లీ పుట్టడు



- **భారతీయ కాపు సేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సలాది శ్రీనివాస్ బాబు**
- **తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ ఎస్వీఆర్**
- **ఎస్వీఆర్ కళా స్రవంతి ఫౌండర్ వ్యవస్థాపక కార్యదర్శి పేర్నిడి వెంకన్నబాబు**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఎస్వీఆర్ లాంటి మహానటుడు మళ్లీ పుట్టడు అని భారతీయ కాపు సేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సలాది శ్రీనివాస్ బాబు, తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ ఎస్వి రంగారావు అని ఎస్వీఆర్ కళా స్రవంతి ఫౌండర్, వ్యవస్థాపక కార్యదర్శి పేర్నిడి వెంకన్నబాబు కొనియాడారు. స్థానిక నాగమల్లి తోట ఫైవ్ బిల్డింగ్స్ వద్ద ఎస్విర్ కాంశ్య విగ్రహం వద్ద అయన 51వ వర్ధంతి సందర్బంగా సినీనటులు భారతీయ కాపు సేన అధ్యక్షులు, జనసేన నాయకులు సలాది శ్రీనివాస్ బాబు, ఎస్విర్ నాటక కళా స్రవంతి తరపున పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సలాది మాట్లాడుతా భారతీయ కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు గరగ పెదబాబు వారి ఆదేశాల మేరకు నివాళులు ఆర్పించడం జరిగింది అని తెలుగు చలనచిత్రం ఉన్నంత కాలం ఎస్విర్ జీవిస్తూనే ఉంటారని అన్నారు. అనంతరం నాటక పరిషత్ వెంకన్నబాబు మాట్లాడుతు ఆయన పేరుమీదగా ఎస్విర్ కళా శ్రవంతి ఏర్పాటు చేసి గత 12 సంవత్సరాలు లుగా ప్రతియేటా జులై 3న ఆయన జయంతి వేడుకలు నిర్వహించి ఎస్విర్‌కి గుర్తుగా నాటకాలు వేస్తూ ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్విఆర్ అభిమానులు జర్నలిస్ట్ బిందాన సురేష్, జనసేన నాయకులు సలాది నాగబాబు పాల్గొన్నారు.

# పలివెల నవీన్ మాదిగ ఆధ్వర్యంలో అత్యవసర జిల్లా సమీక్షా సమావేశము



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కేంద్రంలోని సాంబమూర్తి నగర్ సిపిఐ కమ్యూనిటీ హాల్ నందు ఎం.ఎస్.పి. జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు మాదిగ, ఎం.ఎస్.పి. వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యవసర జిల్లా సమీక్షా సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకినాడ జిల్లా ఇంచార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాకినాడ జిల్లా కో-ఇంచార్జ్ పసుపులేటి చిన్నిబాబు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఇంకా ఈ జిల్లాలో పెండింగ్లో ఉన్న గ్రామ మండల నూతన కమిటీలు త్వరగా పూర్తి చేస్తూనే నూతన జెండా దిమ్మెలు నిర్మించి ప్రతి గ్రామంలోనూ ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగరవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ ఒకటి ఏర్పాటు చేయడం జరిగినది. కాకాడ నూకరాజు మాదిగ, వల్లూరి సత్తిబాబు మాదిగ, అంతరపు రాజు మాదిగ, పలివెల నవీన్ మాదిగ,దేవరపు సురేష్ మాదిగ లను జిల్లా కో-ఇంచార్జ్ గా నియమించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ ముప్పిడి శ్యామ్ కుమార్ మాదిగ, డోకూబూర్రా భద్రం మాస్టర్ మాదిగ, ఎం.ఎస్.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి దుళ్లపల్లి రమణ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు హరిబాబు మాదిగ, ఎమ్.ఎమ్.ఎస్. జిల్లా సీనియర్ నాయకురాలు ఇందన చిన్నారి మాదిగ, మోటుకూరి వరలక్ష్మి మాదిగ, ఎం.ఎస్.పి. సీనియర్ నాయకులు మిరియాలు విశ్రబాబు మాదిగ, తుమ్మలపల్లి చిన్నబాబు మాదిగ,దూళ్లపల్లి కృష్ణ మాదిగ, నరుకుర్తి ఫకీర్ మాదిగ మరియు జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## వాడపల్లిలో భక్తుల సౌకర్యాల కల్పనే లక్ష్యంగా పనులు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి తరలివస్తున్న భక్తుల సౌకర్యాల కల్పనే లక్ష్యంగా పనులు చేస్తున్నామని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు అన్నారు. ఆలయంలో నూతన క్యూ లైన్ల ఏర్పాటు, మెడికల్ క్యాంపులు పెంపు, లడ్డు కౌంటర్లు తదితర ఏర్పాట్లను అడిషనల్ డీఎంహెచ్ఓ సుమలత, ఎమ్మార్వో రాజేశ్వరరావు, ఎంపీడీవో కె.ఎస్.ఎస్. వెంకటరామన్ తదితరులు పరిశీలించారు. మెడికల్ క్యాంప్ అంశంలో పలు సూచనలు చేశారు. శనివారం వాడపల్లి తరలివచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## దుర్గామాత అమ్మవారికి ఆషాడ మాస సారె



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ కేంద్రంలో శ్రీ దుర్గామాత అమ్మవారికి ఆషాడ మాస సారె శుక్రవారం భక్తులు సమర్పించారు. గ్రామంలోని మహిళా భక్తులు చీరసారెతో పాదయాత్రగా ఆలయ అర్చకులు శ్రీ లింగాల సీతారామాంజనేయశర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సంత మార్కెట్ లోని శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి ఆలయం నుండి మెయిన్ రోడ్ మీదుగా మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా స్టేట్ బ్యాంక్ వద్ద దుర్గామాత ఆలయానికి చేరుకొని శ్రీ కనక దుర్గా మాత అమ్మవారికి సారె సమర్పణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్ టి కమీషన్ చైర్మెన్ సోళ్ళ బొజ్జిరెడ్డి సతీమణి రాణి అమ్మవారిని శిరస్సున ధరించి సారె సమర్పణలో పాల్గొన్నారు. అన్నవరం దేవస్థానం ఆలయ కమిటీ మాజీ సభ్యురాలు కారుకోడి పూజ, ఎంపిటిసి ఉలవలు లక్ష్మీ, ధార్మిక సంస్థల కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారని ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియచేసారు.

## పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

**- నలాజాల శ్రీకాంత్, ఏలూరు వెంకన్న**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగు యువత జిల్లా నాయకులు నలాజాల శ్రీకాంత్, యూనిట్ ఇంచార్జి ఏలూరు వెంకన్న అన్నారు. సూపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు తెలుగు యువత జిల్లా నాయకులు నలాజాల శ్రీకాంత్, యూనిట్ ఇంచార్జి ఏలూరి వెంకన్న ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామ పంచాయతీ పరిధిలో వున్నా ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పై ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబుతోనే ప్రజా సంక్షేమమం సాధ్యమన్నారు. సంక్షేమమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కాళ్ళ లాంటివి అని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతోపాటు ఇతర హామీలను నెరవేరుస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, సెక్రటరీ గోడెంలా నరేష్, భూత్ కో కన్వీనర్ గాడేశ్వర శ్రీను, భూత్ ఇంచార్జి ఏలూరి రాగూరు, గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ డి. నగేష్, స్కూల్ కమిటీ చైర్మన్ గద్దల ప్రసాద్, టీడీపీ నాయకులు వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.